నేటి సుదీక్ష
సమాజానికి సరైన దృక్పథం
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక



## కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలి



**వరంగల్, సుదీక్ష న్యూస్:** కంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటించాలని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ తిప్పర్తి రాఘవరెడ్డి సూచించారు.గురువారం శరత్ మ్యాక్స్ విజన్ ఆధ్వర్యంలో సాయిబాబా మందిరంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్‌తో కలిసి తిప్పర్తి రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేత్ర సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, చూపులో ఏ చిన్న మార్పు కనిపించినా వెంటనే అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులను సంప్రదించాలని సూచించారు.మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ మాట్లాడుతూ.. భక్తులు తమ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా నేత్ర పరీక్షలు చేయించుకోవాలని కోరారు. కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందితే చూపు సమస్యలను నివారించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.సాయిబాబా మందిరంలో భక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్రమం తప్పకుండా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మందిర ధర్మకర్త, పీఆర్వో నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. భక్తులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది సాయి వినయ్, నందిని, స్వప్న, ప్రముఖ యూట్యూబర్ రాఘవరెడ్డి సతీమణి రమాదేవి, మందిర సిబ్బంది రాజు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చదువు చెబుతున్న గ్రామంలోనే నివాసం..

**చక్కటి విద్యా బోధనతో ఆదర్శంగా టీచర్ సరిత.....**
**ఆనందిస్తూ అభినందిస్తున్న సింగారం గ్రామస్తులు...**





**రాజాపేట ఆగస్టు 27**

ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సహాయ సహకారాలు, జిల్లా విద్యాశాఖ అధికారి సూచనలు, ఎంఈఓ ప్రోత్సాహం, ప్రధానోపాధ్యాయురాలి సహకారంతో ఉపాధ్యాయురాలు అనిత విద్యాబోధనలో ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజాపేట మండలం సింగారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఒక విధంగా అదృష్టవంతులు. అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న అనిత సింగారం గ్రామంలోనే నివాసం ఉంటూ విద్యాబోధన చక్కగా చేస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా తల్లిదండ్రులు సంతోషపడేలా గ్రామస్తులు అభినందించేలా వ్యవహరిస్తున్నారు. సింగారం ప్రాథమిక పాఠశాలలో 75 మంది విద్యార్థులు ఉండగా ప్రధానోపాధ్యాయురాలు వై సరిత ప్రోత్సాహంతో ఉపాధ్యాయురాలు అనిత బోధనలో ఆదర్శంగా నిలుస్తున్నారు. తరగతుల విద్యార్థుల ను దృష్టిలో ఉంచుకొని వారితో మమేకమై బోధన అర్థమయ్యే రీతిలో చేస్తున్నారు. దీంతో గ్రామస్తుల సహకారం ఎంఈఓ ప్రధానోపాధ్యాయుల కృషి వల్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. సింగారం గ్రామస్తులు ఉపాధ్యాయురాలు అనిత అనికంగా ఉండడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**మల్లంపల్లి ఆగస్టు 27 :** గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మహమ్మద్ గౌస్ పల్లి గ్రామ సర్పంచ్ పసుల కార్తీక్ అన్నారు. మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి సీతక్క మంజూరు చేసిన సీఆర్ఆర్ గ్రాంట్ నిధులు రూ.45 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులను గురువారం సర్పంచ్ పసుల కార్తీక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఆర్ఆర్ నిధులతో గ్రామంలోని ప్రతి గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, పనులు పూర్తయితే గ్రామంలోని రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముంజల కుమార్ స్వామి, ఉపసర్పంచ్ చింతనిప్పుల రఘు, వార్డు సభ్యులు గాజుల సునీత, నాయకులు మంద రవి, కనుకం రవి, రజినీకర్ రెడ్డి, రొట్టె రమేష్, రాజు, రవీందర్, మహేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై సతీష్ వివాహ వేడుకలో...! బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మసూద్...!!

**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 27 :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో గత కొంతకాలంగా...
బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా సేవలందించి, ప్రస్తుతం వరంగల్‌లో విధులు నిర్వహిస్తున్న... ఎస్సై సతీష్ గారి వివాహ వేడుకల్లో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మసూద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సందీప్, ఎద్దు హరీష్, గని గౌడ్, గుర్రం బాలరాజు, నీలా రమేష్, సందేళ్ల రాము, అఖిల్ మాల తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



# సర్ ప్రోగ్రాం పై ఓటర్లకు అవగాహన... సర్పంచ్ అల్వాల నర్సింగరావు...!!

**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 27**
గురువారం రోజున జనగామ జిల్లా బచ్చన్నపేట గ్రామపంచాయతీలో సర్ (ూ×=) ప్రోగ్రాం పై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ... ఓటర్ల జాబితా, ఓటరు నమోదు, సంబంధిత అంశాల పై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు.ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవడం, ఓటర్ల జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవడం వంటి విషయాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పని కిషోర్, జిపిఓ సూర్యప్రకాష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉపసర్పంచ్ బైరి రజిత వెంకటేష్, సభ్యులు పురాణం శ్రీను, కర్రె ప్రశాంత్, కక్కర్ల విజయ విజయ్,గంధ మల్ల మాధవి, మహేష్, తవుటి భవాని కిషన్, కనకం లావణ్య, బి ఎల్ ఓ లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కాలనీలో ఘనంగా గోర్ బంజారా తీజ్ ఉత్సవాలు



**హనుమకొండ, ఆగస్టు 27:** గోర్ బంజారా తీజ్ ఉత్సవాలు గ్రేటర్ వరంగల్ 49వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో గురువారం ఘనంగా నిర్వహించారు. బంజారా సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్ దంపతులు మహిళలు, యువత, కాలనీ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీజ్ పండుగ విశిష్టతను వివరించారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నారాయణగిరి శ్రీనాథ్, బోడ రాము, గుగులోత్ కిషన్, మాలోత్ వెంకటేష్, గుగులోతు శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటును కాపాడే బాధ్యత బీఎల్ఏలదే

**వరంగల్ , ఆగస్టు 27 :** రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించింది. పీసీసీ నుంచి వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా విచ్చేసిన హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకో లేకర్ లక్ష్మీ శ్రీనివాస్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో వార్డు సభలు, గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు ప్రతి పోలింగ్ బూత్‌ను సందర్శిస్తూ ఓటరు జాబితాలోని అనామలీస్, షిఫ్టింగ్ ఓట్లను పరిశీలించాలని సూచించారు. అర్హత కలిగిన కొత్త ఓటర్లను గుర్తించి వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించేలా ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు సూచించారు.ఇందులో భాగంగా 18వ, 19వ, 26వ, 27వ డివిజన్ల పరిధిలోని అబ్బనికుంట, క్రిస్టియన్ కాలనీ, యాకూబ్‌పురా, ఓ సిటీ, గిర్మాజీపేట్, వివేకానంద కాలేజ్, కాశిబుగ్గ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌లను సందర్శించారు. అనామలీస్, షిఫ్టింగ్ ఓటర్లు, కొత్తగా నమోదు చేసుకోవాల్సిన ఓటర్ల వివరాలపై నాయకులు, బీఎల్ఏలతో చర్చించారు.ప్రతి బూత్‌లో ఓట్లు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్ఏలపై ఉందని, ప్రతి ఓటును కాపాడేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వాస్కుల బాబు, బాల్నే సురేష్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జన్ను వివేక్, దాసరి రాజేష్, ఎస్ఐఆర్ డివిజన్ ఇన్‌చార్జిలు సందెల లాజర్, జక్కం ప్రవీణ్, దుదని మంజిత్ సింగ్, కాంగ్రెస్ నాయకులు బైరపాక డేవిడ్ రాజ్, పోగుల అశోక్, సర్దార్ జస్వీర్ సింగ్, గూడ శారద, గోవర్ధన్, కొండమీది సదానందం, బల్ల సదానందం, ఎస్కే ఇస్మాయిల్, దౌడు నాగరాజ్, బీఎల్‌వోలు, డివిజన్ల ఎస్ఐఆర్ ఇన్‌చార్జిలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.



